# - నా కథ -

రచన: శ్రీ. చెంబోలు సోమలింగం

ఎప్పటినుంచో అనుకుంటున్నా!...ఒక కథ రాద్దామని కథంటే మాటలా మరి?? ఐడియా తట్టాలి...దాన్ని కాగితంమీద పెట్టాలీ!...

ఎలా మరీ...అయిడియా తడుతోంది, తీరా అది కాగితంమీద వ్రాద్దామనుకునేసరికి, అది "అయిడిను" లాగి పుటుక్కున ఇగిరిపోతోంది...కం ముందుకు సాగదు. నాకు మహా చెడ్డ చికాకు వేస్తుంది ఆ టైముకి.

"ఏం చేస్తాం మరి...నేనేం గొప్పరచయితనా! అయిడియా కావల్సిందే! కథ కాగితంమీద రాయవల్సిందే మరి...తప్పుతుందా!... 'వెనుకటికి ఓ కవివరేణ్యుడన్నట్టు' రచయిత అనేవాడికి దేన్ని చూసినా కవిత్వం పుట్టుకొస్తుందని.' ఏమో! అదెంత నిజమో! ఎవరికి తెలుసూ?...'ఆఁ...ఇక మొదలుపెట్టనామరి. లేకపోతే మీరు పూరుకుంటారా?...ఏమిటీ సస్పెన్సు అంటూ పత్రిక మూసేస్తారేమోనని నా భయం.

ఆఁ...ఇక చదవండి. అలా అని నేను బలవంతం చేస్తున్నానని అనుకోవద్దుసుమా!...మీకు నచ్చితే చదవండి...లేకపోతే గప్ ..చిప్‌గా ఈ పేజీ త్రిప్పి పూరుకోండి...

అయినా, కథ బాగుంటే పత్రిక కొంటారు...పత్రిక బాగుంటే యిక కథలతో పనేముంది నాయనా!...

అరెరె!...అలా విసుగెత్తిపోతే ఎలా?...ఈ కద రాద్దామనే అయిడియా ఎపుడు తట్టిందో తెలుసా?...సరిగా ఆరోజురాత్రి పదకొండుగంటలయింది. నిద్ర రావటం లేదు. కాగితం కలందగ్గర పడేసుకుని కూర్చున్నాను...

'అపుడే వీధితలుపు భఢాలున తెరచుకొని, సుడిగాలిలా వచ్చిపడ్డాడు ఆనందరావు. వచ్చి ఎదురుగా కుర్చీలో కూర్చున్నాడు. ఎందుకో మనిషి ఆయాసపడుతున్నాడు పాపం!

వెధవ పష్టు షో కెళ్ళినవాడు యింత అర్ధరాత్రా రావడం. నాకు మహా చెడ్డకోపం వచ్చిందాక్షణంలో. కానీ, అంతలోనే చప్పగా చల్లారిపోయింది, ఏంచేస్తాం మరీ! ఎంతయినా, వాడు-నేను క్లాసుమేట్సు, రూమ్మేట్సు కూడాను; గొడవపడితే యిరుగు పొరుగువాళ్లు వచ్చి ఎక్కడ తంతారోనని నా భయం. వాడి భయం కూడానూ, వాడంత సుడిగా ఎలా రావడానికి ఏదో కారణం ఆటూ వుండకపోదు...

'అంతలో ఒరేయ్! కిష్టీ;' అన్నాడు కాస్త బిగ్గరగా నా ఆలోచనకు బ్రేకుపడింది...

'ఏమొచ్చెరా! చిట్టినాయనా!...'

'ఆదేరా! అదే...శాంతిని ప్రేమించానురా!...' అన్నాడు గాడిదలా పళ్ళికిలిస్తూ!...

'నా వీపుమీద ఎవరో 'ఛెళ్లు'న కొరడాతో కొట్టినట్లయింది. వాడివైపు చూసాను. నిజమే నన్నట్లుంది వాడి వాలకం...

'శాంతినా! వీడు ప్రేమించడమా! ఆశ్చర్యంగా వుందే; వెధవ, గుండె ధైర్యంలేని వీడికి ప్రేమ ఏవిటూ! అనిపించింది ఆ క్షణంలో...ప్చ్...ప్చ్ నిజమే మరి. శాంతిలాంటి అందాలకుప్పను వీడు ప్రేమించాడంటే అదృష్టవంతుడనే అనాలి. కానీ శాంతినంటి వెంకి ఘటాన్ని ఎలా లొంగదీసుకున్నాడా! అని ఆశ్చర్యపోయాను. కాదూ: మరి...

శాంతి ప్రేమకోసం, చల్లని చూపుకోసం, ఒక్క పలుకుకోసం ఎంతోమంది కాలేజీ యువకులు ప్రేమా-గీ...మా.. అంటూ వెంటబడ్డారు...వారికి చాలా ఘాటయిన. ఇంకా, కారంకన్నా ఘాటయిన సమాధానం యిచ్చిందట, ఆ ఉగ్రస్వరూపిణి...పాపం... ఇక అప్పటినుంచి ఆమె పేరెత్తలేదు...

'అటువంటి ఆమెను, ఆనందంగాడు ప్రేమించాడంటే, ఆశ్చర్యమూ-భయమూ కలిగాయి. ఉండబట్టలేక చెప్పేశాను. చాలా ప్రమాదంరా! అని...

'వాడు 'భళ్ళున' నవ్వేశాడు. ఆ నవ్వు ఆపుకుంటూ అరేయి శాంతి, పైకి అలావున్నా, మనసు మాత్రం వెన్నరా!...వెన్న...న్న...అన్నాడు యాక్షన్ చేస్తూ!

* * *

'శాంతి, రామారావుగారి ఏకైకసంతానం. ఆయన

ఇంజనీరుగా పనిచేసి, ఆమధ్యనే రిటయిర్ అయ్యారు. వారికి శాంతి ఒక్కతే కుమార్తె. చిన్నప్పుడే తల్లిపోవడంతో చాలా గారాబంగా పెంచారు. కాబట్టి గారం కొంచెం ఎక్కువ...

శాంతి, కాలేజీలో పి. యు. సి. చదువుతోంది. చాలా అందమైనది. కోలుముఖం. చిలిపగా నవ్వుతున్నట్లుండే, ఆ మీనాల్లాంటి కళ్ళు, ఇంకా,...ఇంకా, శాంతి గురించి వర్ణించిచెప్పాలంటే యింకా వుంది... నిజానికి ఒక్కమాటలో, ఆమె అందాలరాశి, అని చెప్పొచ్చు...

ఆమె అందానికి, ఉవ్విళ్ళూరి, ఎంతోమంది కాలేజీ యువకులు వెంటబడ్డారు కానీ, వారికి సరియైన సమాధానం యిచ్చింది. అప్పటినుండి ఆమెజోలికే వెళ్ళడం మానివేసారు...

అటువంటి 'శాంతి'ని అనందంగాడు ప్రేమించాడంటే ఆశ్చర్యమే మరి...

ఈ అనుకోని కలయిక కూడ హఠాత్తుగా జరిగిందట మావాడికి;...

'ఆరోజు ఫస్టు షో సినిమాకు వెళ్ళాడు ఆనందం. మావాడు టికెట్టుతీసుకొని గాలి వేస్తుందని గేటుకి కొంచెం దగ్గరలో కూర్చున్నాడట, ఎవరో యువతి అతనిముందునించి వెళుతూ, మావాడి కాలు తగిలిందట, అందుకామె ఎక్స్యూస్ చెప్పిందట. అపుడు మావాడు కాలు వెనక్కితీసుకొని, పరవాలేదు లెండి, అని తల పైకెత్తిచూసాడట. ఇంకెవరో కాదు; శాంతి. మావాడి గుండెలు వేగంగా కొట్టుకోవడం ప్రారంభించాయట. 'పరవాలేదు లెండి' అంటూ, సీటుదొరక్క మావాడి ప్రక్కనే కూర్చుందిట, సిగ్గుపడుతూ,...'ఆ క్షణంలోనే పుట్టుకొచ్చిందట. వాడిగుండెలో ప్రేమవాహిని. దాంతో చిత్తయిపోయానన్నాడు. సినిమా, అవగానే, మాటా, మాటా, కలిసి. ఆ అందాలరాశిని, యింటివరకుతోడుగా ఘూర్కాలా దిగబెట్టివచ్చాడుట. అదీ వాడి కథా సారాంశం ఆనాటిరాత్రి,' ...

* * *

'రెండుసంవత్సరాలు అవలీలగా గడచిపోయాయి. మా బి. ఎ. పరీక్షలు కూడ అయిపోయాయి. ఎవరికి వారు వీడ్కోలు చెప్పుకొని, ఎవరివూళ్ళకి వాళ్ళు వెళ్ళిపోయాము. ఈలోపున ఆనందంగాడి ప్రేమలత ఎంత వరకూ పెరిగిందో మరి నాకు తెలియదు. లేకపోతే విషాదాంతంగా మారిందేమో!... 'రిజల్ట్సు తెలిసాయి, ఇద్దరం ఫస్టుక్లాసులో పాసయ్యాము...నా, ఆనందానికి అవధులు లేకపోయాయి...ఆర్థికస్తోమతువల్ల, అంతటితో ఆపివేసి, అదృష్టం బాగుండబట్టి, ఒక కంపెనీలో అసిస్టెంటు మానేజరుగా, పనిచేస్తున్నాను. ఆనందంమాత్రం 'లా' చదువుతున్నాడు...

'ఒకరోజున ఆఫీసులో కూర్చుని, ముఖ్యమైన ఫైల్సు చూస్తున్నాను. ప్యూను ఒక కవరు తెచ్చియిచ్చాడు. అది నా అడ్రసే. ఆనందం ఫ్రం ఎడ్రసుంది. అది వెడ్డింగు కార్డు. 'ఆనందరావు-శాంతాదేవి' ల పెళ్ళిపత్రిక. నేను ఆశ్చర్యపోయాను. అప్పటి శాంత, ఈ శాంతాదేవి, అవునా కాదా, అన్న అనుమానం వేసింది. ఆ అనుమానంతోనే "కళ్యాణప్రాప్తిరస్తు' అని నా నోటివెంట వచ్చినది...

* * *

రాజమండ్రిలో జనతా, ఆగింది. స్టేషను అంతా రద్దీగా వుంది, ప్లాట్‌ఫారంమీద నిలుచుని, ఆనందం వచ్చా


* మన్నికకూ
* నాణ్యమునకూ
* సరైన కొలతలకూ
* ప్రసిద్ధిచెందిన ఏకైక స్థాపనము!!

*

ఒలింపిక్ నిట్టింగ్ కంపెని

పల్లడం రోడు : : తిరుపూరు (S.I.)

దేమోనని చుట్టూ చూసాను. కాని వాడిజాడే లేదు. విసుక్కుని నాలో నేను నవ్వుకున్నా... ఈరాత్రి వాడి పెళ్లికదూ మరి!... శాంతి, ఆనందం – వీరిద్దరి స్వగ్రామమూ రాజమండ్రి. రామారావుగారు ఉద్యోగ రీత్యా, ఇక్కడ స్థిరపడిపోయారు. భూములూ, ఒకమేడ, స్వగ్రామంలోనే వున్నాయి. రాజమండ్రి తరచు వెళ్ళివస్తుంటారు... పెట్టె చేత్తో పట్టుకొని, గేటువైపు నడుస్తున్నాను... 'అంతలో వెనకనుండి హఠాత్తుగా, ఏవండోయ్! అని అరుపులాంటి పిలుపు వినిపించింది...

వెనక్కి తిరిగిచూశాను.

సత్యానందరావు ఒగరుస్తూ, వస్తున్నాడు. వాడిని చూసి ఆశ్చర్యపోయాను, వాడు, ఆనందం తమ్ముడు సత్యానందం.

వాడొక, అల్లరివెధవ. పేరు సత్యానందమే కాని. వాడు నాకొక సంఖటానందంలా తలగుతున్నాడా క్షణంలో... ఏమిటీ వీడిని పంపాడూ అని. నాలో నాకు చిరాకు కలిగింది.

చెప్పొద్దూ, మరి. వాడి ముగ్గురన్నదమ్ముల పేర్లూ, ఆనందాలే! వెధవానందం వాడూనూ!

సత్యానందం వైపు చూసాను. ఒగరుస్తూ నిలుచున్నాడు. ఏవోయ్! అంతా ఖులాసా!... అడిగాను...

ఆఁ... అంతా, బాగున్నారుగానీ, ముందు మీరు పదండి. అదిగో మా బండి వచ్చింది. అందులో వెళదాం పదండి అన్నాడు, ముందు నడుస్తూ...

రోడ్డుమీద బండి సిద్ధంగావుంది. టిక్కెట్టు, అప్పగించి బండిలో కూర్చున్నాను... పావుగంట ప్రయాణం చేసి, బండి, ఒకమేడ యింటిముందు ఆగింది. 'ఇల్లంతా, పెళ్ళిసందడితో కళకళలాడుతోంది. ఇంటిముందు విశాలమైన పందిరి. ఆ పందిరనీడలో పెళ్ళికొచ్చిన బంధువులూ అతిథులూ, కూర్చుని, సావకాశంగా కబుర్లుచెప్పుకుంటున్నారు... పదిపైభాగకట్టిన మైకు గూబలధిరి పోయేలా 'గియ్యి'మని అరుస్తోంది. స్త్రీలు, పెళ్ళికాని పడుచువ్వా, అటునిటు తొందరపనుల్లో తిరుగుతున్నారు.

'బండి ఆగినచప్పుడు విని, ఆనందం యెదురువచ్చి ఆదేమిట్రా, రెండ్రోజులు ముందుగరమ్మని వ్రాస్తే, నీకు యిపుడా, తీరికయింది, సరే, టైముకి దిగబడ్డావ్! పద పద భోజనాలవేళయింది అంటూ, నన్ను ముందుకు తీసుకువెళ్ళి అందరికీ, పరిచయం చేసాడు...

అనంతరం, ఒరేయ్! క్రిష్ణానికా ప్రక్కగది ఏర్పాటు చేయించాను స్పేరుగా. ఏది కావల్సినా, మొహమాట పడక అడుగు...వస్తా...నాకు అవతల చాలాపనులున్నయ్ మరీ, అంటూ, అర్ధగంట బాతాఖానీ వేసి వెళ్ళాడు.

'ఆరాత్రి పెళ్ళిముహూర్తం.'

అవలసిన శుభకార్యం కాస్త అయిపోయింది.

పెళ్ళిపీటలమీద, ఆనందంగాడి పక్కన, శాంతిని చూసి, నానోట మాటరాలేదు.

భళిరా! సాధించావురా! అనుకున్నాను నేతెచ్చిన బహుమానం, వెండి నటరాజవిగ్రహం ఆనందంగాడికీ, కాశ్మీరు పట్టుచీరను శాంతికీ, పెండ్లికానుకగా, చదివించాము...

ఆ మూడుగోజులూ, అక్కడే, వారి బలవంతంవలన వుండిపోవలసి వచ్చింది;

ఆ మరునాడు, బయలుదేరాను. శాంతి, ఆనందం యెదురువచ్చారు.

ఒరేయ్!...శా...శా...శాంతి? అన్నాడు చాలా గోముగా...

వాడి, వైపుచూసి నవ్వాను. ఓహ్! రేయ్, ఆనందం బ్రహ్మానందానివిరా! నువ్వు, 'నవ్వాపుకోలేక సిగ్గుతో తల వంచుకుంది శాంతి,'

(ఈ కథ కవిత్వం, ఎవరినీ ఉద్దేశించి వ్రాసినదికాదు)

నాణ్యమునకు ప్రసిద్ధిచెందినది ''గీతా మార్కు'' చేనేత వస్త్రములు.

మీరు బట్టలను ఖరీదు చేయునప్పుడు వాటి మీద ''గీతా మార్కు'' గమనించ ప్రార్థన.

గీతా అండు కంపెని

జవుళి వ్యాపారం : : ఈరోడు.